సూర్య
నేటి దినపత్రిక
మంగళవారం 26 డిసెంబర్ 2023 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# రహదారుల పునరుద్ధణలో ఆర్అండ్బి అధికారుల అలక్ష్యం





- ప్రజలు అవస్థలు
- నిధులు మింగేందుకేనా..?
- గతం నిధులే రాలే...ఇఇ

**గూడూరు, మేజర్‌న్యూస్** మిఛౌంగ్ తుఫాన్ వెళ్లి వారాలు గడుస్తున్నా రహదారులు పునరుద్ధరణకు ఆర్అండ్‌బి అధికారులు నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారింది. గూడూరు డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో తుఫాన్‌దాటికి రహదారులు అల్లకల్లోలంగా మారాయి. పలు చోట్ల గండ్లుపడి రాక పోకలు నిలిచి పోగా పలు చట్ల కోతకు గురై అవస్థలు పాల్చేసింది. అయితే రహదారుల మరమ్మతులకు తక్షణ చర్యలు తసుకోవాల్సిన ఆర్అండ్‌బి అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కేంద్ర బృందం పరిశీలన పేరుతో మొదట్లో కాలయాపన చేసిన అధికారులు దెబ్బతిన్న రహదారుల పనులు అనుమతులు తీసుకోవడం పేరుతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గూడూరు మండల పరిధిలోని పోటుపాళెం రహదారి, చిల్లకూరు మండలం పల్లమాల-కోట రహదారి, పల్లమాల-కోవూరువారిపాళెం రహదారి, కాకువారిపాళెం-కర్లపూడి రహదారి, గోవిందపల్లి వద్ద రహదారులు గండ్లు పడ్డాయి. వీటితోపాటు పలు మండలాల్లో రోడ్లు కోత గురైనాయి. అయితే నామమాత్రంగా

మిగతా 2లో

# ఏసుక్రీస్తు బోధనలు పాటిస్తే ప్రపంచమంతా శాంతిమయం

- ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి
-క్రిస్మస్ మహోత్సవంలో పాల్గొన్న ఎంపీ
- స్వర్ణ వెంకయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ మహోత్సవం

2లో





# ఏసుక్రీస్తు బోధనలు పాటిస్తే ప్రపంచమంతా శాంతిమయం



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** ఏసుక్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరు పాటిస్తే ప్రపంచమంతా శాంతిమయం అవుతుందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. . సోమవారం 32వ డివిజన్ వెంగళరావు నగర్ లో రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ మహోత్సవ వేడుకలకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదరులందరికీ పవిత్ర క్రిస్మస్ శుభాకాంక్షలను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. అనంతరం క్రిస్మస్ పర్వదిన సందర్భంగా పేదలకు వస్త్రాలను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేశారు. క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర వైస్సార్సీపీ కార్యదర్శి వైవీ రామిరెడ్డి, ఏయంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, కార్పొరేటర్స్ తాళ్లూరి అవినాష్, షేక్ సత్తార్, నూనె మల్లిఖార్జున యాదవ్, జడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, నాయకులు హరిబాబు యాదవ్, వేలూరు శివసునీల్ రెడ్డి, పాలకీర్తి రవికుమార్, ఏసునాయుడు, ఉదయగిరి నరసింహులుగౌడ్, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, స్వర్ణ జీవన్ కుమార్, క్లస్టర్స్ బెజవాడ మేఘనాథ్ సింగ్, వేలూరు శ్రీధర్ రెడ్డి, టీవీయస్ కమల్, పెరుమళ్ళ పద్మజా యాదవ్, అలగర ప్రభాకర్ పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయం లో రైతును రాజు.. రారాజుగా మారుస్తున్న ద్వారకా తిరుమల ఎన్ పి ఎం షాపు యజమాని గోపాలకృష్ణ.



కర్నాటి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయసలహాదారు

**వింజమూరు మేజర్ న్యూస్** 30 రకాల నవధాన్యాల విత్తనాలతో భూమి సాగు చేయడం వల్ల, వానపాములు మరియు పాజిటివ్ బ్యాక్టీరియ కల్పి "గేమ్ చేంజర్ గా" మారి భూమితత్వాన్ని మార్చి భూమిని సారవంతంగా మార్చుతాయి.మనిషి సంపూర్ణ ఆరోగ్యం - విష రసాయనాలు లేని 100% ప్రకృతి వ్యవసాయం సాగు పద్ధతులతో పండించిన ఆహార పదార్థాల ద్వారా మాత్రమే సాధ్యం..వ్యవసాయంలో రసాయన పదార్థాల వాడకం తగ్గించి - సేంద్రియ %డ% సాంప్రదాయ ఎరువులను, 30 రకాల నవధాన్యాలను పీఎండీఎస్ విధానం ద్వారా పెంచి ఖర్చు తక్కువతో కూడిన ఒక్క ఆవుతో 25 ఎకరాల వ్యవసాయం చేయవచ్చు. మన గోవులు, పశువుల పేడ, మూత్రం నుండి మన ఇళ్లలోనే ఘనమృతం, జీవామృతం, విత్తనశుద్ధితో, మన పొలాల్లో లభించే ఆకులు, అలములతో చేసిన కషాయాలతో భూమాత సారాన్ని పెంచి, ప్రకృతి సహజమైన విధానంలో వ్యవసాయం చేసి పలు పంటల విధానం, బార్డర్ పంటలు, రక్షితపంటల విధానం ద్వారా అద్భుతమైన వ్యవసాయ దిగుబడులు, రైతుకి మంచి అధాయలు సాధించవచ్చు.. అని రాష్ట్ర వ్యవసాయ సాధికారిక కోఆర్డినేటర్ కర్నాటి ప్రభాకర్ రెడ్డి తెలిపారు

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో డిడిఓ చక్రం వెంకటేశ్వర్లు ప్రతిభ.



రెండు సర్టిఫికేట్ ఆఫ్ మెరిట్ పత్రాలు అందుకున్న వైనం.

**ముత్తుకూరు ,డిసెంబర్ 25 ( మేజర్ న్యూస్)** రాష్ట్రస్థాయి నందు జరిగిన 43వ ఏపీ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ముత్తుకూరు గ్రామ సచివాలయం డిడిఓ చక్ర వెంకటేశ్వర్లు ప్రతిభ చాటి శభాష్ అనిపించారు. రెండు స్థానాల్లో గెలుపొందారు. ప్రకాశం జిల్లా ఉలవపాడు మండలంలో పోటీలు జరిగినాయి. సోమవారం డిడిఓ చక్రం రెండు సర్టిఫికేట్ ఆఫ్ మెరిట్ పత్రాలు తీసుకున్నారు. ఏపిఎంఏ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మంగ వరప్రసాద్ , జిల్లా కార్యదర్శి బసవయ్య లు ఈ పత్రాలు అందజేశారు . ఆడుదాం ఆంధ్రా ప్రేరణతో క్రీడలు పట్ల తనకున్న ఆసక్తిని చాటి చెబుతూ సత్తా చాటారు.100 మీటర్ల రేసులో మూడవ స్థానం, అదేవిధంగా ట్రిబుల్ జంప్ నందు రెండవ స్థానంలో గెలుపొందారు. ఇదిలా ఉండగా మరో పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగి హాజరత్ బాబు ( డి పి ఆర్ సి, డి పి ఓ ఆఫీస్) జావలింగ్ త్రో నందు మూడవ స్థానం,100ఐ4 రిలే రేస్ నందు రెండవ స్థానం నందు గెలుపొందారు. ఈ నేపథ్యంలో చక్రం ను పలువురు అభినందించారు. భవిష్యత్తులో క్రీడారంగం నందు మరికొన్ని విజయాలు సాధించాలని ఈపూరు పంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబు కొనియాడారు.

# ఏసుక్రీస్తు.... సందేశం ప్రతి ఒక్కరు ఆచరించాలి.

**ముత్తుకూరు డిసెంబర్ 25( మేజర్ న్యూస్)** ఏసుక్రీస్తు సందేశాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలని పాస్టర్ జె జెర్మియా అన్నారు. సోమవారం నేలటూరుపాలెం జీసస్ గివింగ్ హోలీ లైఫ్ చర్చి నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగినాయి. సంఘస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దైవ ప్రార్థన చేసి ఏసుక్రీస్తు సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా అన్నదానం బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. సంఘస్తులు జకరయ్య, అనిల్ ,గోపి, జావీదు ,శేఖర్, మౌలాలి, పౌలి, బాబురావు సహకారం అందించారు. ఈ సందర్భంగా దైవ ప్రార్ధనలతో చర్చి కళ కళ లాడింది. అనంతరం క్రిస్మస్ వేడుకలు గురించి పాస్టర్ మాట్లాడారు. జీవితంలో ప్రతి ఒక్కరు నిజం చెప్పాలన్నారు. ఏసుక్రీస్తు



సందేశాలు పాటిస్తూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పాస్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు

# రహదారుల పునరుద్దణలో ఆర్అండ్బి అధికారుల అలక్ష్యం

కొన్ని చోట్ల రహదారులు మర్మతులు చేపట్టిన అధికారులు మిగిలిన వాటికి ప్రత్యామ్నాయం ఉందంటూ ఇప్పటికీ చర్యలు తీసుకోక పోవడం విశేషం. పోటుపాళెం నుంచి రహదారి పునరుద్ధరణ చేయక పోవడంతో చుట్టు తిరిగి రావాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. పట్టమాల-కోట రహదారిపై కల్వర్టర్ కోట్టుకు పోయి ప్రధాన రహదారిపై రాక పోకలు నిలిచి పోయాయి. దీంతో పలు గ్రామాల నుంచి కోట, విద్యానగర్లలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి పునరుద్ధరణపై ఆర్అండ్బి అధికారులు కాంట్రాక్టర్తో కుమ్మక్కవడం వలనే మరమ్మతులకు చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. గూడూరు-తూపిలిపాళెం రహదారి నిర్మాణం చేస్తున్న గుత్తేదారు ఆర్అండ్బి అధికారులు కుమ్మక్కైనట్లు ఆరోపణలు వస్తున్నట్లు తెల్సింది. రహదారి నిర్మాణ పనులు చేపట్టిన గుత్తేదారు నిర్లక్ష్యం కూడ రహదారికి గండి పడడానికి కారణంగా ఆరోపణలు వస్తున్నాయి. నిర్మాణ పనులను సగంలో నిలిపేయడంతో రహదారి తవ్వి దువ్వ పోయడంతో వరద తాకిడికి రోడ్డు కొట్టుకు పోయినట్లు ఆశాఖలోని సిబ్బంది గుసగుసలాడుకొంటున్నారు. గుత్తేదారు నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఆ పనిని ఎఫ్డిఆర్ పనుల్లో కలిపి చేయించి నిధులు స్వాహాకు పూనుకున్నట్లు తెలుస్తోంది. పల్లమాల-కోవూరువారిపాళెం రహదారి పరిస్థితి కూడ అలానే వదిలేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తుఫాన్ సమయంలో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవల్సిన అధికారులు గతంలో చేసిన ఎఫ్డిఆర్ పనులకు నిధులు రాలేదని ఇపుడు ఎవ్వరు చేస్తారని చెప్పడం విడ్డూరంగా ఉంది. ఇకనైనా అధికారులు రహదారులు మరమ్మతులకు చర్యలు చేట్టాల్సి ఉంది. తుఫాన్ కారణంగా దెబబ్తిన్న రహదారుల మరమ్మతులకు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చినట్లు తెల్సినా పనులు చేపట్టక పోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రహదారుల మరమ్మతులపై ఆర్అండ్బి ఇఇని వివరణ కోరగా గతంలో చేసిన ఎఫ్డిఆర్ పనులకు ఇంకా బిల్లులు చెల్లించక పోవడం వలనే పనులు చేసేందుకు ఎవ్వరూ ముందుకు రాలేదని పేర్కొన్నారు. దీంతో అనుమతులు వచ్చే వరకు వేచి చూస్తున్నట్లు పేర్కొన్నారు.

## గుర్రప్ప స్వామికి ఘనంగా సోమవారం ప్రత్యేక పూజలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు నడుమూరులోని శ్రీ గురప్ప స్వామి అంకాలమ్మ నాగవరపు అమ్మవార్లకు సోమవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు గురువారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి అమ్మవార్లకు వేకువ జామున అభిషేకములు జరిపించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరి సర్వాంగ సుందరంగా సుగంధ పరిమళ పుష్పమాలతో అలంకరింపబడిన స్వామివారిని అమ్మవారి లను కనులారా దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు

## క్రిస్మస్ పండుగ సందర్భంగా అనాధలకు అన్నదానం వస్త్ర దానం.

**బోగోలు మేజర్ న్యూస్:-** బోగోలు మండలం తిప్ప గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా స్వర్గీయులు ఆవుల నాగమ్మ వెంకటయ్య జ్ఞాపకార్థం పేద గిరిజనులకు అన్నదానం మరియు వస్త్ర దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల చక్రపాణి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చక్రపాణి మాట్లాడుతూ ప్రతి ఏటా వారి తల్లిదండ్రుల పేరుపై సాదాసీదా అనాధలకు తమ వంతు సకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు.

### శివాలయములో హిందూ సమ్మేళనం...

### పీఠాధిపతులు. శ్రీ రాజరాజేశ్వరానంద స్వామి.




. **సంగం.మేజర్ న్యూస్.**సంగం శివాలయంలో సమరసతాసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ రాజరాజేశ్వరీ దేవి సమేత విశ్వేశ్వర స్వామి జ్ఞానపీఠం పీఠాధిపతులు శ్రీ రాజరాజేశ్వరానంద స్వామి పాల్గొన్నారు.ఆయనకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన పండరి భజన అందరినిఆకట్టుకుంది.అనంతరం శివాలయం నుండి శోభాయాత్రను ప్రారంభించారు. గ్రామ పురవీధులలో శోభాయాత్ర జై శ్రీరామ్ నినాదాలతో వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు కోటు కరుణాకర్ రెడ్డి, కర్నాటి రవీంద్ర రెడ్డి, మాగం గిరిబాబు, బండి వెంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి కృతజ్ఞతలు..



**సంగం. మేజర్ న్యూస్.** సంగం మండలం వుడ్ హౌస్ పేట గ్రామానికి చెందిన , కట్టిపల్లి ప్రకాష్ రావుని వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ జాయింట్ సెక్రటరీగా నియమించినట్లుతెలిపారు. ఈ సందర్భంగా ఈ ఆదివారం కట్టిపల్లి ప్రకాశరావు మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధికారంలోకి రావడానికి తమ వంతు కృషి చేసినందుకు నాపై నమ్మకం ఉంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ విభాగం జాయింట్ సెక్రెటరీ గా ఇంత బాధ్యత అప్పగించినందుకు స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి, మండల వైసీపీ సీనియర్ నాయకులు కే.రఘునాథ్ రెడ్డి కి,మండల నాయకులకు,అభిమానులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### ఈ.ఎం.సి ఎడ్వర్డ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ..



**సంగం.మేజర్ న్యూస్.** మండల కేంద్రమైన సంగం రక్షణ సువార్త మందిరంలో క్రిస్టమస్ సందర్భంగా దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఈఎంసి ఎడ్వర్డ్, ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ కాపరి నరసింహులు కోరిక మేరకు చలి వాతావరణంలో ప్రజలకు సౌకర్యం ఉండేలా ఆదివారం రక్షణ సువార్త మందిరంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ 50 మందికి పైగా దుప్పట్ల పంపిణీ చేసినట్లు చేశారు. క్రిస్టమస్ సందర్భంగా ఏసుక్రీస్తు సందేశాన్ని సంఘ కాపరి నరసింహులు బోధించారు. ప్రజల రక్షణ కొరకు ఏసుక్రీస్తు భూమ్మీదకి వచ్చారని ఆయన తెలిపారు. దేవుడు యేసు ప్రభువుని ఈ ప్రపంచానికి బహుమానంగాఇచ్చారని,ప్రభువు లేనిదేప్రజలకు రక్షణ లేదు.అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘస్తులు,సంఘ పెద్దలు,ధనమ్మ,వెంకటమ్మ,దావీదు,రాఘవయ్య,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో సమస్యల పరిష్కారానికే రచ్చబండ





**ఉదయగిరిమేజర్ న్యూస్** గ్రామాల్లోప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించేం దుకే రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగో పాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని శకునాలపల్లి, కుర్రపల్లి ఎర్రబాల్లిగడ్డ బీసీకాలని లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు , భూములు మంజూరు చేయాలని, కాలనీలు మంజూరు చేయాలనీ స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి త్వరగా సమస్య లు పరిష్కరిస్తామన్నారుఅర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడతామ న్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ జీ.ఓబులరెడ్డి, మాజీ మండల వైసీపీ కన్వీనర్లు అక్కి భాస్కర్ రెడ్డి మూలె సుబ్బారెడ్డి, అక్కులరెడ్డి సర్పంచులు సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కె.కృష్ణారెడ్డి. నాయకులు అక్కులరెడ్డి, కొండా రాజగోపాల్ రెడ్డి రోహిత్ సోమిరెడ్డి రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# వైకాపా మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గండవరం సుగుణ.



**రాష్ట్ర మంత్రి కాకాణికి కృతజ్ఞతలు తెలుపుకున్న గండవరం.**

**హర్షం వ్యక్తం చేస్తున్న మహిళా కార్యకర్తలు**

**ముత్తుకూరు డిసెంబర్ 25( మేజర్ న్యూస్)** జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగంలో ముత్తుకూరు మండలానికి పార్టీ అధిష్టానం ప్రత్యేకమైన స్థానం కల్పించింది. ఈ మేరకు మండల ఎంపీపీ గండవరం సుగుణమ్మకు నూతనంగా పార్టీ పరంగా కీలకమైన బాధ్యతలు కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి , మండల వైకాపా అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నందు ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు. ఈ మేరకు సోమవారం ఈ విషయాన్ని ఆమె మీడియాకు తెలిపారు. పార్టీ ప్రధాన కార్యాలయం ప్రకటన చేయడం జరిగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకం నుంచి అధికారంలోకి వచ్చేంతవరకు గండవరం కుటుంబ సభ్యులు పార్టీకి ఎంతో సేవ చేశారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ పార్టీకి విశేషమైన సేవలు అందించారు. ఈ నేపథ్యంలో ఎంపీపీ గండవరం సుగుణమ్మ ప్రతిపక్షంలో కూడా రాణించారు. ఈ మేరకు కీలకమైన పదవి ఇచ్చినందుకు మహిళా కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రధాన కార్యదర్శి గండవరం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వైకాపా శ్రేణులు గండవరం ను కలిసి అభినందించారు

# ఘనంగా మాజీ ప్రధాని వాజపేయి జయంతి వేడుకలు.



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.**గూడూరు పట్టణ బిజెపి కార్యాలయంలో గూడూరు అర్బన్ అర్బన్ మండలాధ్యక్షులు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో శ్రీ అటల్ బీహార్ వాజ్ పేయి 99వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా మాజీ ప్రధాని వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలవేసినివాళలర్పించారు. వాజ్ పేయి జన్మదినాన్ని పురస్కరించుకుని నరసింగరావుపేటలో ఉన్న బాలసదనంలో ని విద్యార్థినులకు స్వీట్లు, బిస్కెట్లు, చాక్లెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో, గూడూరు నియోజకవర్గ కో కన్వీనర్ కుంటా నరేంద్ర. ప్రధాన కార్యదర్శులు గుంజి శ్రీనివాసరావు, కె సాయి లక్ష్మణ్, టౌన్ ఉపాధ్యక్షులు. జీవి నాయుడు, ఎం సురేష్ కుమార్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు డాక్టర్ మరీదాసు, టౌన్ మైనారిటీ అధ్యక్షులు ఎస్.కె మీరా సాహెబ్. టౌన్ ఎస్ టి మోర్చా అధ్యక్షులు బీవీ సుబ్బయ్య, టౌన్ కార్యదర్శులు నీలి ధనుంజయ,గుంజి ప్రేమ సుందర్, చిట్టి, జానకిరామ్ పేట బూత్ అధ్యక్షులు వాసు నాయుడు, షేక్ అక్బర్, అల్లా బక్షు, శ్రీను పాల్గొన్నారు. .

# దీక్ష శిబిరంలో “క్రిస్టమస్ వేడుకలు”

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.**అంగన్వాడీలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సమ్మె సోమవారానికి 14వ రోజుకు చేరుకుంది. రిలే నిరాహార దీక్షల్లో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు అందరూ “క్రిస్టమస్ వేడుకలు”సి బిరం” లోనె జరుపుకున్నారు. వంటి కాలిపై నిలబడి నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలు రెండు వారాల నుండి తమ కుటుంబాల బాధ్యతలను పక్కనపెట్టి పస్తులతో దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం నుండి కనీస స్పందన లేకపోవడం చాలా బాధాకరమని వారు అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు, గ్రాట్యుటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకుంటే వెనక్కు తగ్గేదే లేదని, పోరాటాలు కొనసాగిస్తామని, అన్ని కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, తమకు పూర్తి మద్దతుగా నిలిచారని, అంగన్వాడీల సమ్మె ఒక ప్రజా ఉద్యమంగా మారకముందే ప్రభుత్వం అంగన్వాడీల సంఘాలతో చర్చలు జరిపి న్యాయపరమైన సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈరోజు దీక్షా శిబిరం



వద్దకు ఏ.పి.టి.ఎఫ్. స్టేట్ కౌన్సిలర్ వై. సుబ్రహ్మణ్యం రాజు తమ పూర్తి మద్దతు తెలియజేయడం జరిగింది. అంగన్వాడీల న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి అధ్యక్షురాలు ఏ.ఇంద్రావతి, రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, సి.ఐ.టి.యు.పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య, కార్యదర్శి యస్. సురేష్, బి. చంద్రయ్య, ఏ ప్రసాద్, సెక్టార్ లీటర్లు లక్ష్మీ,ముని, పెంచలమ్మ మంగమ్మ, హైమావతి, తదితరులు పాల్గొన్నారు..

## కొవ్వొత్తుల తో అంగన్వాడీ ల నిరసన ప్రదర్శన.



**నాయుడుపేట, (మేజర్ న్యూస్):** అంగన్వాడి కార్మికుల సమ్మె 14వ రోజు సందర్భంగా అంగన్వాడి కార్మికులు స్థానిక గడియారం సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్వాడి కార్మికులు 14 రోజుల నుండి సమ్మెలో ఉన్నా రాష్ట్ర లో వైసిపి ప్రభుత్వం అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నంలో సొంత ఇంటి నిర్మాణం కోసం 500 కోట్లు కు పైగా ఖర్చు పెట్టారని మరోవైపు తాడేపల్లి ఇళ్ల నిర్మాణం కోసం వందల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేశారని ఆయన ఇంటి నిర్మాణంలో సగం డబ్బును అంగన్వాడీ కార్మికులకు కేటాయిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. రాష్ట్రంలోని మంత్రులు అంగన్వాడి కార్మికుల సమ్మెపై అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం మొండి పట్టుదలకు పోకుండా అంగన్వాడి కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం దిశగా చర్చలు జరపాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోతే గ్రామస్థాయి నుండి అంగన్వాడీ కార్మికుల పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు శివకవి ముకుంద, అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి శ్యామలమ్మ, ఐద్వా నాయకురాలు చంద్రకళ, మేరీ,రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సోదరి సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు.తెలిపిన 786 రఫీ.





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** క్రిస్మస్ పండుగ సందర్భముగా క్రిస్టియన్ సోదర సోదరీమణులకు మరియు పిల్లలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన వైసార్సీపీ పట్టణ అధ్యక్షులు మరియు మున్సిపల్ వైస్ ఛైర్మన్ 786 రఫీ . సోమవారం క్రిస్మస్ పవిత్ర పర్వదినం సందర్భంగా నాయుడుపేట లోని బేరిపేట చర్చి నందు జరుగుతున్న క్రిస్మస్ పర్వదిన వేడుకలలో పాల్గొని అక్కడి క్రిస్టియన్ సోదరులకు మరియు పిల్లలకు చాక్లెట్లు పంచుతూ ఆప్యాయంగా ఆలిగణం చేసుకొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా లికళాచంద్ , బాబు ,షరీఫ్ , ఖాదర్ బాషా. లివెంకీ.రమేష్ పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన నెలవల సుబ్రహ్మణ్యం.





**నాయుడుపేట, (మేజర్ న్యూస్):** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని బేరిపేట చర్చ్ వద్ద నిర్వహించిన ప్రార్థనలలో సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రి నేలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్ని, బిషప్ మైఖేల్ కి, క్రైస్తవ సోదర,సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అదే విధంగా చర్చ్ లో చాక్లెట్లు పంపిణీ చేసి తెలుగు దేశం పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేసారు. యేసుక్రీస్తు ప్రభువు సందేశం మానవ జాతికి ఆదర్శ ప్రాయం అని, ఏసు వారు బోధించిన బోధనల ప్రకారం అద్వితీయ ప్రభువును విశ్వసిస్తూ సోదర భావం కలిగి ఉండాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి నియోజకవర్గ పార్టీ ఇంచార్జీ నెలవల సుబ్రమణ్యం, మాజీ జడ్పీటిసి శ్రీరాం ప్రసాద్, పార్టీ యువ నాయకుడు గూడూరు సుదీర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మైలారి రాజశేఖర్, మొండెం బాబు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, పార్టీ నాయకులు గుంటూరు లక్ష్మయ్య, వేంపల్ల వేంకటేశ్వర్లు , కాపులురు చక్రపాణి, కల్లిపెడు కృష్ణియ, నేలవల ప్రసాద్, ఐ.టి.డి.పి. గోపాల కృష్ణ, రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

# నేటి నుంచే "ఆడుదాం ఆంధ్ర" ఆటలు ప్రారంభం







**ఆడుదాం ఆంధ్రా" ను ప్రణాళిక బద్ధంగా నిర్వహించండి.**

**నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు**

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** నాయుడుపేట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్ మైదానంలో మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక అధ్యక్షతన జరగబోవు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో. సులూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య. ముఖ్య అతిథిగా పాల్గొనడం జరుగుతుందని ఆయన తెలిపారు . అనంతరం ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు.నేడు జరగబోవు ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు మైదానాలు సర్వం సిద్ధం.నాయుడుపేటలో ఆడుదాం ఆంధ్రా" క్రీడల పోటీలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కమిషనర్ సూచించారు. స్థానిక నాయుడుపేట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్ మైదానంలో ఆడుదాం ఆంధ్రా పోటీల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ఈనెల 26 నుంచి శ్రీకారం చుట్టనుందని, ఇందులో భాగంగా క్రీడాకారుల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా ముందస్తుగా రెండు రోజులపాటు ప్రారంభోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మైదానం క్రీడలకు అనువుగా సిద్ధం చేసినట్లు చెప్పారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ ఆటల్లో పోటీలు ఉంటాయని, విజేతలకు నగదు పురస్కారాలతో పాటు, సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేస్తామన్నారు. క్రీడాకారులు పెద్దఎత్తున ఈ ఆటల పోటీల్లో పాల్గొని మంచిపేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈనెల 26 నుంచి ఫిబ్రవరి పదో తేదీ వరకు ఈ పోటీలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వహణకు అధికారులు నాయకులు. కౌన్సిలర్లు . సచివాలయాల కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు, క్రీడాకారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటారని ఆయన తెలిపారు

# ఘనంగా వాజపేయ్ జయంతి వేడుకలు

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** భారత మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజ్ పాయి శత జయంతి సందర్భంగా సోమవారం ఆత్మకూరులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమములో వాజ్ పాయి గొప్పతనము, ఆయన పరిపాలన గురించి స్మరించుకున్నారు అమర్ రహే వాజ్ పాయిజి కొనసాగిస్తాం వాజ్ పాయి ఆశయాలను అని నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమములో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, మున్సిపల్ టౌన్ అధ్యక్షులు కరటంపాటి సుధాకర్ కొల్లి శ్రీనివాసులు నాయుడు ఆళ్ల మధుసూదన్ ఏలూరు రాజగోపాల్ రెడ్డి ఏలూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆక్రమాణలపై మౌనమేల



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై పాలకులు, అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారని సిపిఎమ్ నేతలు ప్రశ్నించారు.ఆత్మకూర్ పట్టణం సిపిఎం పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు , పట్టణ మాజీ వైస్ చైర్మన్ సందాని, సిపిఎం పార్టీ నేత లక్ష్మీపతి మాట్లాడుతూ పట్టణంలో అడ్డు ఆపు లేకుండా ఇస్తానుసారంగా పంట కాలవలు ఇరిగేషన్ స్థలాలు వాగు పోరంబోకు ఆర్ అండ్ బి స్థలాలను ఆక్రమించి ఆక్రమ కట్టడాలు నిర్మిస్తున్న వైనంపై ఖండిస్తూ దీని పట్ల స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు.. లేకుంటే భవిష్యత్తులో తాము దీనిపై కార్యచరణ సిద్ధం చేసి ఉద్యమం చేపడతామని తెలిపారుద

# టిడ్ కో గృహ సముదాయంవద్ద క్రిస్మస్ వేడుకలు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరు పాళెం వద్ద టిడ్కో అపార్టుమెంటు నందు పాస్టర్ స్టీఫెన్ ఆధ్వర్యంలో విడుదల ప్రార్థన మందిరం వారు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. పేదలకు అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి.పుల్లయ్య, పిరమిడ్ ధ్యాన కేంద్ర మాష్టర్ రవి (ప్రొద్దుటూరు), పాస్టర్ ఇమ్మానుయేలు(చెన్నై) పాల్గొని క్రీస్తు బోధలు అందించారు

# పేదలకు దుప్పట్లు పంపిణీ



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఆత్మకూరు పట్టణంలోని క్రిస్టియన్ పేటలో ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మందికి పైగా పేదలకు దుప్పట్లు, చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ట్రస్టు కార్యవర్గ సభ్యులు. పి. ఎడ్వర్డ్, సుజి, బన్నీ,సుమియోన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనాడు వాజ్ పేయి....నేడు నరేంద్ర మోదీ...సూపరిపాలకులు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమం లో నాడు వాజపేయి, నేడు నరేంద్రమోడీ లు సూపరిపాలకులుగా పేరు గాంచారని ఆత్మకూరు నియోజక వర్గ బీజెపి కన్వీనర్ కంది మల్లికార్జున రెడ్డి పెర్కొన్నారు.యుగపురుషుడు ఆటల్ బిహారీ వాచ్ పేయీా అని కంది మల్లిఖార్జున రెడ్డి కొనియాడారు.సోమవారం బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సూపరిపాలన దినోత్సవం నిర్వహించారు.అటల్ బిహారి వాచ్ పేయి జయంతి సందర్భంగా ఆత్మకూరు రూరల్ మండల అధ్యక్షుడు వాసిపల్లి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బట్టేపాడు గ్రామంలో వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కంది మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి భారత రత్న అటల్ బిహరి వాచ్ పేయి జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా సుపరిపాలన దినోత్సవం జరుపుకుంటున్నామని, వాచ్ పేయి చేసిన సంస్కరణలు,వారు చూపిన మార్గంలో నేడు ప్రధాని నరేంద్ర మోడీ ముందుకు సాగుతూ న్నారని, అంత్యోదయ లక్ష్యంగా దేశంలో కేంద్ర ప్రభుత్వం అడుగులేస్తుందని, వాచ్ పేయి కలల సహకారం చేయిస్తూ, ఆయన ఆశయాలను సహకారం చేసే దిశగా ఆ యుగపురుషుడిని ఆదర్శంగా తీసుకొని దేశీ హితమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పని చేస్తుందని, మరోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సంపూర్ణమైన మెజార్టీతో అధికారంలోకి రాబోతుందన్నారు. పటిష్టమైన భారత దేశము ప్రపంచ దేశాల కల్లా జగద్గురు స్థాయిలో నిలబడాలనే కలల సహకారం అవ్వాలంటే భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకటరమణ, రామసుబ్బయ్య, ప్రవీణ్, ముదుసూధన్, తదితర గ్రామ ప్రజలు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో "దావా ","" నందా "



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :**–ఆత్మకూరు మండలం వెన్నవాడ గ్రామ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, నియోజకవర్గ బి ఎస్ పి అధ్యక్షుడు నందా ఓబులేసులు పాల్గొని ప్రతేక ప్రార్థనలు చేశారు, సోమవారం క్రిస్మస్ సందర్బంగా బ్రదర్ .మార్టిన్ ఆధ్వర్యంలో ప్రార్ధనలు నిర్వహించగా క్రైస్తవులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా దావా పెంచలరావు మాట్లాడుతూ సాటి మనుషుల పట్ల ప్రేమ, సమస్త జీవులపై కరుణ కలిగిన యేసు ప్రభువు జీవనశైలిని, బోధనలను పాటించడమే క్రిస్మస్ పండుగకు అసలైన అర్థమన్నారు.నందా ఓబులేసు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, సామాజిక విలువలను పెంచుకోవాలంటే క్రీస్తు బోదించిన పరోపకరాన్ని అందరూ అలవాటు చేసుకోవాలని తెలిపారు. ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున, అశోక్, నాగరాజు. నాత్తయ్య, నాతనేయులు, సిట్టర్ సుజాత, సలోని, శారమ్మ, తదితరులు సంగస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను విస్మరించడం విచారకరం



## -వైసిపీ రెబల్ కౌన్సిలర్ " సూరా "

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అంగన్వాడీలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ వారిని విస్మరించడం అత్యంత విచారకరమని ఆత్మకూరు మున్సిపల్ వైసీపీ రెబల్ కౌన్సిలర్ సూరాభాస్కర్ రెడ్డి విమర్శించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మకూరులో న్యాయమైన కోర్కెల సాధన కోసం చేపట్టిన నిరవదిక సమ్మె సోమవారానికి 14వ రోజుకు చేరుకొని కొనసాగుతుంది.వారంతా స్థానిక ఐ సి డి ఎస్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వారికి మద్దతుగా పాల్గొన్న సూరా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి విశేష సేవాలందిస్తున్న అంగన్వాడీ లు కనీస వేతనాలు చెల్లించాలని సమ్మె చేస్తుండగా ప్రభుత్వం కోర్కెలను ఆమోదించకుండా అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టడం, సచివాలయం సిబ్బందించే నామమాత్రాంగా కేంద్రాలను నడపడం దుర్మారగమని విమర్శించారు. వారి సమ్మెతో గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కు సేవలు నిలిచిపోయాయని సూరా పేర్కొన్నారు. వారి సమ్మెకు తాను సంపూర్ణ మద్దతిస్తానని ఆయన వెల్లడించారు. ఇప్పటికైనా అంగన్వాడీల న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు హాజరత్తయ్య, నాగయ్య, సి పి ఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ కార్యదర్శి పి. రాధ, సెక్టార్ లీడర్లు రమణమ్మ, సుప్రజ మస్తానమ్మ, పద్మావతి, సుప్రజ, విజయలక్ష్మి, విజయమ్మ, రూతమ్మ, జమీల, పుష్పకళ, ఆత్మకూరు, ఏ ఎస్ పేట, చేజర్ల, సంగం మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు అనుసరణీయం

## -సమస్వయ కర్త మేకపాటి

**ఉదయగిరిమేజర్ న్యూస్.** క్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్సీ సమన్వ య కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా స్థాని క తెలుగుబాప్టిస్ట్ చర్చి, బర్డీట్ మెమోరీయల్ సెంటినరీ బాప్టిస్టచ ర్చిల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముందుగాకేక్ క ట్చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరు మాట్లాడుతూ నియోజకవర్గంలో మూడువందల చర్చిలకు కేక్లు అందిచానన్నారు. మత విశ్వాసాలకు అనుగుణంగా సాంప్రదా యాలను ప్రతిఒక్కరు గౌరవించాలన్నారు. ప్రభువు చూపిన మార్గంలో పయనిస్తూ తోటి వారిపట్ల దయాగుణం కలిగివుండాలన్నారు. క్రైస్తవసోదరుల అభ్యున్నతికి



సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎ న్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారన్నారు. అనంతరం అయన్ను సన్మానించారు. ఈకార్య క్రమంలో మతపెద్దలు సుధీర్ కుమార్, అశోక్, జాషువా, ప్రసాద్, ఆరోన్, ప్రసాదరావు, సురేష్ గడియాల్చి ఎస్దానీ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో క్రిస్టమస్ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# 28వ తేది కలెక్టరేట్ వద్ద నిరసన దీక్షను జయప్రదం చేయండి.




**వి.ఆర్.ఏ.ల జిల్లా కార్యదర్శి కె. సుబ్బయ్య.**

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** 28వ తేది న వి.ఆర్.ఏ.ల సమస్యల పరిష్కారానికై కలెక్టరేట్ వద్ద నిరసన దీక్షను జయప్రదం చేయాలని, గూడూరు లోన గ్రామ ఉద్యోగుల భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వి.ఆర్.ఏ.ల తిరుపతి జిల్లా కార్యదర్శి కొల్లపూడి సుబ్బయ్య తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ వి.ఆర్.ఏ. ల దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యల పరిష్కారం కొరకై ఈనెల 28వ తేదిన జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ఆయన తెలియజేశారు, పేరుకు పార్ట్ టైం ఉద్యోగులు, కాని రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్నారు, 2017 మార్చ్ 24 వ తేదిన ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్మోహన్ రెడ్డి, విజయవాడలో ని అలంకార సెంటర్లో వి.ఆర్.ఏ.ల దీక్షా శిబిరంలోనికి వచ్చి అధికారంలోకి రాగానే వి.ఆర్.ఏ.ల సమస్యలు తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు. అధికారములోకి వచ్చి నాలుగున్నర ఏళ్ళు పైబడి పోతున్నా, వి.ఆర్.ఏ.ల

ఏ ఒక్క సమస్య పరిష్కారానికి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వి.ఆర్.ఏ.లకు పే స్కేలు వర్తింపజేయాలని,( తెలంగాణ రాష్ట్రం వలె) ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి.(వన్ టైం సెటిల్మెంట్ ద్వారా) ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయలను 2018 జూన్ నుండి వేతనంతో కూడిన డి.ఏ.గా తక్షణమే కొనసాగించాలి. రికవరీ చేసిన అమౌంటును వి.ఆర్.ఏ.ల ఖాతాలకు జమ చేయాలి, నామనీలుగా పనిచేస్తున్న వారిని వి.ఆర్.ఏ.లుగా రెగ్యులర్ చేయాలి, ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలి, వి.ఆర్.ఏ.ల సర్వీస్ రూల్స్ కు వ్యతిరేకంగా డ్యూటీలు చేయించ కూడదు. పై డిమాండ్లు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఏ.ల గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, జిల్లా అధ్యక్షులు గోవిందస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చింతం రెడ్డి జన్మదిన వేడుకలు



**సీతారామపురం మేజర్ న్యూస్** మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతం రెడ్డి వెంకటసుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు ఆయన స్వగ్రామం బసినేనిపల్లి లో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మండల జడ్పిటిసి సభ్యులు చెరుకుపల్లి రమణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు గోరంట్ల తిరుపాలు, హాజరై సుబ్బారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పరిధిలోని 14 పంచాయతీల సర్పంచులు ,ఎంపీటీసీలు ,వైఎస్ఆర్సిపి అన్ని విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేకులు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఉదయగిరి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి సుబ్బారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని మతాలకు చెందిన వారు పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి సుబ్బారెడ్డికి ప్రసాదాలు అందజేశారు.

# పదోన్నతి పొంది, బదిలీపై వెలుతున్న అడిషనల్ ఎస్పీకి వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి.





**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:** ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు విజిలెన్స్ ఎస్పీ (యన్. సి) గా పదోన్నతి పొంది, బదిలీపై వెళుతున్న డి.హిమవతి కి ఎస్పీ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూకచ్చితత్వం, ముందు చూపు ధోరణితో అడ్మినిస్ట్రేషన్ విధులు సమర్ధవంతంగా విధులు నిర్వహించారని అభినందించినారు.

జిల్లాలో 16.05.2022 న బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి జిల్లాలో 19 నెలల పాటు విధులు నిర్వహించారు.

అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఎస్పీ హిమవతి మాట్లాడుతూ జిల్లాలో చాలా విషయాలు నేర్చుకున్నాను.

సహకరించిన అందరికీ, ప్రత్యేకించి ఎస్పీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.మీ తోడ్పాటు మరువలేనని సంతోషం వ్యక్తం చేసి, ఎస్పీ ని, నా సహచరులను, అధికారులను విడిచి వెళు తున్నందుకు విచారం వ్యక్తం చేసారు.అనంతరం అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్), అడిషనల్ ఎస్పీ (ఏ అర్), లీగల్ అడ్వయిజర్ మాట్లాడుతూ చాలా సరదాగా కలిసి మెలిసి సమన్వయంతో విధులు నిర్వహించామని, ముందు ముందు బాగా పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

డిఎస్పీ, ఇతర అధికారులు మాట్లాడుతూ, కింది స్థాయి సిబ్బంది నుండి అధికారుల వరకు ఎంతో చక్కగా విధులు నిర్వహించేలా తగిన సూచనలు చేసేవారని అభినందిచారు.అనంతరం జిల్లాలో వారి సేవలను కొనియాడి, పదోన్నతి పొంది బదిలీపై వెళుతున్న ఎస్పీ (యన్. సి) ని శాలువాతో సత్కరించి, పూల మొక్కలను, మెమెంటోలు అందజేసి ఘన వీడ్కోలు జిల్లా పోలీసు యంత్రాంగం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అటల్ జీ ఆశయాలను కొనసాగిస్తాం



**ఉదయగిరి మేజర్ న్యూస్** బిజెపి వ్యవస్థాపకులుమాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి 99వ జన్మదినోత్సవ వేడుకలను సోమవారం పాత పంచాయతీ బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు తొలుత ఇంచార్జ్ కదిరి రంగారావు పక్షులు నెల్లూరు వెంకటస్వామి స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లో వాజ్పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు సందర్భంగా వారు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పాయ్ ఆశయాలను ప్రధాని నరేంద్ర మోడీ కొనసాగిస్తున్నారని దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు గ్రామాల్లో బిజెపిని బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామాలలో అవగాహన కల్పించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బేరి విష్ణువర్ధన్ రెడ్డి బాలకృష్ణారెడ్డి నారాయణరెడ్డి ఆవుల రోశయ్య మేకపాటి మాల్యాద్రి నాయుడు షాజహాన్ మడమాల రమేష్ చల్లా శుభ రత్నం తదితరులు పాల్గొన్నారు

## భారత రత్న మాజీ ప్రధాని శ్రీ అట్టల్ బీహార్ వాజ్ భాయ్ జన్మదిన వేడుకలు.



**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలం అక్కరాజువారి కండ్రిక గ్రామంలో 198 బూత్ సభ్యుల ఆధ్వర్యంలో భారత రత్న మాజీ ప్రధాని శ్రీ అట్టల్ బీహార్ వాజ్ భాయ్ గారి పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. బోగోలు మండల మాజీ బిజెపి అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బూత్ కమిటీ సభ్యులు గ్రామస్తుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ దళిత మోర్చ అధ్యక్షులు ఏసుపోగు నారాయణా మరియు కార్యకర్తలు నాయకులు పాల్గన్నారు.

## కులనిర్మూలనే మా ధ్యేయం: కావలి బాలయ్య



**చిల్లకూరు మేజర్ న్యూస్:** చిల్లకూరు మండలం, ఏరూరు గ్రామంలోని అంబేద్కర్ సెంటర్లో కులనిర్మూల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కావలి బాలయ్య ఆధ్వర్యంలో కుల ప్రతులను తగలపెట్టి నినాదం చేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1927 సంవత్సరం డిసెంబర్ 25వ తేదీన ముగర్ గ్రామంలో కుల ప్రతులను తగలపెట్టారని,ఆయన స్ఫూర్తితో కులనిర్మూల జరగాలని భావిస్తున్నామని కావలి బాలయ్య తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో నక్కా పొలయ్య,సురేంద్ర,శేఖర్, వసంత్,బాబు తదితరులు పాల్గొన్నారు.

# మాధవరపు నాగేంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ



**వరికుంటపాడు మేజర్ న్యూస్:–** వరికుంటపాడు మండల పరిధిలోని రామాపురం పంచాయతీలో మాధవరపు నాగేంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ మాధవరపు నాగరాజు దాతృత్వంతో పంచాయితీ పరిధిలోని ఎస్సీ కాలనీలలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని 120 మంది మహిళలకు ట్రస్టు ద్వారా చీరలను ట్రస్ట్ చైర్మన్ కూతుర్లు నాగ తనష్వి, నాగ వినిష్వి లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలకు చీరలు పంపిణీ చేయడంతో పాటు నూతన సంవత్సర క్యాలెండర్ను కూడా ఇంటింటికి ట్రస్టు సభ్యుల చేత పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరూ మాధవరపు నాగేంద్ర మెమోరియల్ ట్రస్ట్ సేవలను మరువలేనివని కొనియాడారు. గత 6 సంవత్సరాలుగా పంచాయతీలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ప్రజలకు చేదోడు వాదోడుగా ట్రస్ట్ చైర్మన్ నాగరాజు ఉంటున్నాడని గ్రామస్తులు ఆయనను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆరికొండ. వెంకటరత్నం, సంధిరెడ్డి. మాధవరావు, శ్రీనివాసులు, చంద్రమౌళి, పాల్ రాజ్, ఓబులాపురం.ఆగస్టీన్, మాల కొండయ్య, ఓబులాపురం.బుజ్జి, బాబ్జి, ఓబులాపురం. ఉదయ్, ఓబులాపురం. ఐజాక్, స్వర్ణ మాలకొండయ్య, పాస్టర్ గురవయ్య, పాస్టర్ తిమోతి, స్వర్ణ సుధాకర్, ఓబులాపురం. ప్రభాకర్, ఓబులాపురం. మోసే, ఓబులాపురం. లోకయ్య,పి. ఐజాక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలిండియా ఓపెన్ చెస్ విజేత : గుణశేఖరన్ (తమిళనాడు)




**ద్వితీయ, తృతీయస్థానల్లో ఆదిత్య వరుణ్(తెలంగాణ), కుశగ్ర మొహన్(వైజాగ్)**

**విజేతలు ఫీడే టైటిల్ మాస్టర్లే.**

**నెల్లూరు స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** రాష్ట్ర చెస్ అసోసియేషన్ కార్యదర్శి వై సుమన్ జన్మదినాన్ని పురస్కరించుకొని డాట్స్ లింకప్, ఆర్.ఎల్ చెస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రంగనాయకులపేటలోని ది ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ కల్యాణ మండపంలో ముగిసిన ఏపీసీఏ సెక్రటరీ కప్, ఆలిండియా ఓపెన్ చెస్ క్రీడా పోటీల్లో విజేతగా ఫీడే మాస్టర్ గుణశేఖరన్ (తమిళనాడు) గెలుపొందారు. ద్వితీయ, తృతీయస్థానల్లో ఫీడే మాస్టర్ ఆదిత్య వరుణ్ (తెలంగాణ), ఇంటర్నేషనల్ మాస్టర్ కుశగ్ర మొహన్ (వైజాగ్) చతుర్ధ, పంచమ స్థానల్లో ఇంటర్నేషనల్ మాస్టర్ రవితేజ (విజయవాడ), ఫీడే మాస్టర్ సయ్యద్ అన్వర్ షాజులీ (తమిళనాడు) సాదించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో విజేతలకు రెండు లక్షల ప్రోత్సహరక నగదుబహుమతులను డాట్ లింక్అప్ ఛైర్మన్ పెంచల బాస్కర్, డైరెక్టర్ బాలకృష్ణ, లయన్స్ క్లబ్ ఫ్రైడ్ అధ్యక్షులు కార్తిక్, హైకోర్టు న్యాయవాది దేవరం శ్రీహరి, రామ్ లక్ష్మణ్, ప్రదీప్, అనీస్, సత్యనారాయణ, నర్రా విజయ్, వంశీ, గోపినాధ్, రాష్ట్ర చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుమన్ తదితరులు అందజేసి అభినందించారు.

అనంతరం క్రీడాకారులు, తల్లితండ్రులు,శిక్షకుల ఆధ్వర్యంలో సుమన్ చేత భారీ జన్మదిన కేకును కట్ చేయించి, శాలువాలతో, పుష్పగుచ్చాలతో, బహుమతులతో ఘనంగా సత్కరించారు.

# ఏక్త యాంటీ కరప్షన్ కార్యకర్తల సమావేశం




**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్** ఏక్త యాంటీ కరప్షన్ జిల్లా కార్యకర్తల సమావేశం నెల్లూరులోని ఆర్. టి. సి బస్టాండ్ వద్ద గల మన హాస్పిటల్ నందు నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఆల్ ఇండియా చీఫ్ జనరల్ సెక్రెటరీ కె. అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ జిల్లాలోని సామాన్య ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగిన ఏక్త యాంటీ కరప్షన్ వారికీ అండగా నిలిచి పోరాడుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు, కడప, చెన్నై నుంచి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "ఆడుదాం ఆంధ్రా"ను ప్రణాళికాబద్ధంగా నిర్వహించండి

**- కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,**

జిల్లా వ్యాప్తంగా "ఆడుదాం ఆంధ్రా" క్రీడల పోటీలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీ వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. స్థానిక ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఆడుదాం ఆంధ్రా పోటీల నిర్వహణ ఏర్పాట్లను కమిషనర్ సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ఈనెల 26 నుంచి శ్రీకారం చుట్టనుందని, ఇందులో భాగంగా క్రీడాకారుల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా ముందస్తుగా రెండు రోజులపాటు ప్రారంభోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 1.8 లక్షల మంది క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనేందుకు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 333 మైదానాలను క్రీడలకు అనువుగా సిద్ధం చేసినట్లు చెప్పారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ ఆటల్లో పోటీలు ఉంటాయని, విజేతలకు నగదు పురస్కారాలతో పాటు, సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేస్తామన్నారు.



క్రీడాకారులు పెద్దఎత్తున ఈ ఆటల పోటీల్లో పాల్గొని మంచిపేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈనెల 26 నుంచి ఫిబ్రవరి పదో తేదీ వరకు ఈ పోటీలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, క్రీడల నిర్వహణ అధికారి యతిరాజ్, సచివాలయాల కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.

## వాడ వాడల ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని చిల్లకూరు, పెళ్లకూరు, అక్కగారిపేట, చెంబేడు, సియన్ పేట, పునబాక కొత్తూరు నందు వాడ వాడల ఘనంగా క్రిస్మస్ వేడుకలు ఆదివారం అర్ధరాత్రి నుండి ప్రారంభయ్యాయి.మండల వ్యాప్తంగా అన్ని గ్రామంలోని చర్చ్ లు సర్వాంగ సుందరంగా ముస్తాబాయ్యాయి.నిర్వాహకులు చర్చిలను రంగు రంగు విధ్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.ప్రతి చర్చ్ నందు క్రైస్తవ సోదరులు తెల్లవారుజామున నుండి ప్రార్ధనలు ప్రారంభించారు.మొదటి ప్రార్ధన ఆరాధనలో పిల్లులు పెద్దలు వృద్ధులు భక్తి శ్రద్దలతో యేసు క్రీస్తు ని ప్రార్ధించారు.చర్చి ఆవరణలో క్రీస్తు జననం గురించిన ప్రతిమలతో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.అనంతరం బిషప్ లు పాస్టర్ లు దైవ సందేశం వినిపించి వ్యాకోపదేశం చేశారు.

## ప్రశాంతవాతావరణం కావాలంటే... టీడీపీ రావాలి

**- నెల్లూరు 7వ డివిజన్‌లో మాజీ మంత్రి నారాయణకు బ్రహ్మరథం**

**- బట్టీలవారివీధిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం**

**- ప్రజలను ఆప్యాయంగా పలకరించిన మాజీ మంత్రి నారాయణ, రమాదేవి దంపతులు**



**నెల్లూరు మేజర్ న్యూస్** ఏం అమ్మా బాగున్నారా... ఏం అయ్యా ఎలా ఉన్నారంటూ క్రిస్మస్ పండుగ రోజున మాజీ మంత్రి పొంగూరు నారాయణ, ఆయన సతీమణి రమాదేవి సోమవారం రాత్రి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు కదిలారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 7వ డివిజన్ బట్టీలవారివీధిలో బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా వారు పర్యటించారు. డివిజన్‌కు విచ్చేసిన నారాయణ దంపతులకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. క్రిస్మస్ పండుగపూట తమ ఇళ్లకు వచ్చి పలకరించిన నారాయణ దంపతులకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. శాలువాలు కప్పుతూ, పూలమాలలతో తమ అభిమాన నాయకుడ్ని వారు సత్కరించారు. ఈ క్రమంలో ప్రజలను ఎంతో ప్రేమపూర్వకంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటి కరపత్రాలను పంచుతూ, టీడీపీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ వారు ముందుకు కదిలారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ బాబు ష్యూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజల మధ్యకు వెళుతుంటే అనూహ్యస్పందన వస్తుందన్నారు. . మీరున్న ఐదేళ్లలో ఎలాంటి అల్లరు కానీ... బంద్‌లు కానీ, అరెస్టులు జరగలేదని ప్రజలే చెబుతున్నారన్నారు. నెల్లూరులో ప్రశాంత వాతావరణం కావాలంటే.. మళ్లీ టీడీపీ రావాలని వారే కోరుకుంటున్నారని చెప్పారు. ప్రజల ఆశీస్సులతో ఖచ్చితంగా 2024 ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం వస్తుందని, మంచి పరిపాలన అందిస్తామని నారాయణ హామీ ఇచ్చారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సిటీ ఎమ్మెల్యే అనిల్.



**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని సంతపేటలో ఉన్నటువంటి సెయింట్ జోసఫ్ ఆర్.సి.ఎం. చర్చి నందు క్రిస్మస్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో వుండాలని, అలాగే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కి ఆ యేసు ప్రభువు ఆశీస్సులు వుండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాయల సాహిత్య, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజీవయ్యను ఘనంగా సన్మానించిన వైసీపీ యువ నాయకులు.

### క్రైస్తవ సోదరులంతా సంజీవయ్యకు అండగా ఉంటాం: కాళహస్తిరి భావన్

### క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కిలివేటీ . సంజీవయ్య.



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకోని సూళ్లురుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు భావన్ ఆహ్వానం మేరకు బేరిపేటలోని లూథరన్ చర్చికి విచ్చేసి సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య. బిషప్ మైఖేల్ బెనహర్ ఆశీర్వాదం తీసుకున్నా రు.అనంతరం క్రైస్తవ సోదరుల కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.లోక రక్షకుడై న యేసుక్రీస్తు మార్గంలో నడిచి ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షిం చారు. పొరుగు వాని మీద ప్రేమ,జాలి,దయా,కరుణ వంటి భావాలు కలిగి ఉండాలన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కాళహస్తిరి భావన్ క్రిస్మస్ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవయ్యను తమ స్వగృహానికి ప్రత్యేకంగా ఆహ్వా నించి పుష్పగుచ్చాలు శాలువా లతో ఘనంగా సన్మానించారు. భావన్ మాట్లాడుతూ ప్రజా సేవలో నిరంతరం పరితపించే ఎమ్మెల్యే సంజీవయ్యకు క్రైస్తవ సోదరులంతా అండగా ఉంటా మని తెలిపారు. 2024 ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి సంజీవన్న భారీ మెజార్టీతో గెలి చేలా ఆశీర్వదించమని ప్రభువైన ఏసుక్రీస్తుని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, వైసీపీ రాష్ట్ర యువజన కార్య దర్శి,రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరు దశరథ రామిరెడ్డి,మెస్ భాస్కర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కళాచంద్,కాళహస్తిరి బాబు రావు,మధు,చర్చి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు జననం సుపరిపాలనకు సత్యమార్గం



### - పలు చర్చీల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి నారాయణ దంపతులు

**నెల్లూరు మేజర్ న్యూస్:** శాంతిస్వరూపుడైన యేసుక్రీస్తు సందేశం, ఆయన అనుసరించిన సుపరిపాలన ఆదర్శనీయమని మాజీ మంత్రి పొంగూరు నారాయణ, ఆయన సతీమణి రమాదేవి తెలియజేశారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని పలు చర్చిలను మాజీ మంత్రి నారాయణ, రమాదేవి దంపతులతో కలిసి టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సందర్శించారు. చర్చిల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వారు పాల్గొని, ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. నగర నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ సింహపురి కాలనీలో ఉన్న ద గుడ్ న్యూస్ బాప్టిస్ట్ చర్చిలో మాజీ మంత్రి నారాయణ, రమాదేవి దంపతులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం 6వ డివిజన్ అరుంధతి పాలెంలోని పరలోక సన్నిధి చర్చిని సందర్శించారు. తదనంతరం 13వ డివిజన్ యనమలవారిదిన్నెలోని ఆర్.సి.ఎం. చర్చిలో జరిగిన ప్రార్థనలకు హాజరయ్యారు. అదేవిధంగా పలు చర్చిలను వారు సందర్శించి క్రైస్తవ సోదర, సోదరీమణులతో కలిసి ప్రార్థనలు చేసి అక్కడి ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరించారు. ఆయా చర్చిలకు విచ్చేసిన వారికి ఫాస్టర్లు, క్రైస్తవ సోదరులు, టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పూలమాలలు, బోకేలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆయా చర్చిలలో కేక్ కట్ చేసి అందరికీ నారాయణ దంపతులు పంచిపెట్టారు. అనంతరం ఆయా చర్చిలకు అవసరమైన వసతులు, సదుపాయాలను కనుక్కొని వాటిని వెంటనే వారు అందజేశారు. దీంతో చర్చిల ఫాస్టర్లు, క్రైస్తవ సోదర, సోదరీమణులు నారాయణ, రమాదేవి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ క్రీస్తు జననం సర్వజనులను శాంతిమార్గంలో నడిపిందన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకే దైవదూతగా యేసుక్రీస్తు భువిపై అవతరించారని తెలిపారు. మహాత్మాగాంధీ శాంతిమార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు క్రీస్తు అనుసరించిన సత్యమార్గమే ఆదర్శనీయమన్నారు. బైబుల్‌లోని ప్రతివాక్యం అనుసరణీయమని చెప్పారు. ప్రభు సత్యసందేశమార్గంలో రానున్న తెలుగుదేశం ప్రభుత్వహయాంలో సుపరిపాలన అందిస్తామని స్పష్టం చేశారు. అనంతరం టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ యేసుప్రభు ఆశీస్సులు చంద్రబాబునాయుడుకు, పొంగూరు నారాయణకు, ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. సర్వమత సమ్మేళనమైన భారతావనిలో యేసు అనుసరించిన సత్యమార్గం ప్రజలందరికీ మార్గదర్శకమని తెలిపారు. ఈ క్రమంలోనే మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో పలు చర్చిలను స్వయంగా సందర్శించి, అక్కడ ఏం అవసరం ఉందో వెంటనే అందజేస్తుండడం అభినందనీమని కొనియాడారు. తదనంతరం పలువురు టీడీపీ శ్రేణులు, ఫాస్టర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు,నారాయణ విద్యాసంస్థల జిఎం విజయభాస్కర్ రెడ్డి.. పలువురు ఫాస్టర్లు, క్రైస్తవ సోదర, సోదరీమణులు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో క్రైస్తవులకు అత్యంత ప్రీతికరమైన పండుగ క్రిస్మస్ సందర్భంగా సోమవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సదరన్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ లో పిల్లలతో కలిసి పాల్గొని, క్రిస్మస్ కేకును కట్ చేసినారు. అనంతరం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కావలి నియోజక వర్గంలో రెండు పర్యాయాలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన, క్రైస్తవులకు కావలి పట్టణ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే మూడోసారి కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు కేతి రెడ్డి శివకుమార్ రెడ్డి పార్టీ థామస్, ఆకుల ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా పి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 600 కేకులు పంపిణీ.





**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజక వర్గ ప్రజలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా సోమవారం పీఎస్ఆర్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ కావలి నియోజకవర్గం లో ఉన్న ప్రతి చర్చుకు చర్చికి నాయకత్వం వహిస్తున్న పాస్టర్లకు సుమారు 600 కేకులు పంపిణీ చేశారు. అనంతరం పసుపులేటిసుధాకర్ మాట్లాడుతూ, కావలి నియోజకవర్గం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి క్రైస్తవ సోదరులు సంవత్సరానికి అత్యంత పవిత్రమైన పండుగ క్రిస్మస్ రోజున క్రీస్తు పుట్టిన సందర్భంగా. ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని క్రిస్మస్ యొక్క విశిష్టతను గురించి వివరించారు. అనంతరం క్రైస్తవ సోదరులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.